


# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబర్ 2, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## గుడి, మసీదు, దర్గా.. రోడ్లపై ఉన్న నిర్మాణాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు



## 68.72% పోలింగ్

జమ్మూ కశ్మీర్‌లో ముగిసిన ఓటింగ్

మూడో దశలో

రికార్డు స్థాయిలో పోలింగ్

3 దశల్లో కలిపి మొత్తం 64.45%

జమ్మూ కశ్మీర్

మూడో దశలో 68.72% పోలింగ్



## బెంగాల్‌లో మళ్లీ జూడాల సమ్మె

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు మళ్లీ సమ్మెకు దిగారు. మంగళవారం నుంచి నిరవధికంగా, పూర్తిగా విధులను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. జూనియర్ వైద్యులు ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ విభాగాల విధులు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొన్న మరుసటి రోజే వారు సమ్మెకు దిగడం గమనార్హం. పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని, దవాఖానలలో రక్షణ చర్యలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళనను పునః ప్రారంభించారు. పీజీ జూనియర్ వైద్యురాలి హత్యాచారంపై 42 రోజుల ఆందోళన తర్వాత సెప్టెంబర్ 21 నుంచి విధులకు హాజరవుతున్నామని, అయితే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా తమ రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. తమపై దాడులు కొనసాగుతూ ఉన్నాయని, అందుకే ఆందోళన తిరిగి ప్రారంభించినట్టు తెలిపారు.



## సామాన్యులకు నష్టం కలిగించను

హైడ్రాతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది.. సహించలేకే విపక్షాల దుష్ప్రచారం

నిర్వాసితులకు వసతి ఏర్పాట్లు చేశాం.. హైకోర్టు అడిగిన వివరాలు ఇవ్వడానికి సిద్ధం

హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఈ చర్యలు.. కూల్చివేతలపై ఖర్గేకు రేవంత్‌రెడ్డి వివరణ

హర్యానా ప్రచారం తర్వాతేరాహుల్‌తో భేటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 1 : హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆదేశాలు, విపక్షాల ఎదురుదాడి నేపథ్యంలో సోమవారం రాత్రి ఢిల్లీకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం అధిష్ఠానం ముఖ్యులతో భేటీ అయ్యారు. మొదట కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో, అనంతరం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చివరకు వారిద్దరి సలహా మేరకు రాజ్యసభ ఎంపీ, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీలతో కీలక మంతనాలు జరిపారు. అక్రమ నిర్మాణాలను కూల్చే విషయంలో హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో వారితో ఆయన చర్చలు సాగినట్లు తెలిసింది. ఇప్పటివరకు హైడ్రా అధ్వర్యంలో జరిగిన కూల్చివేతలు, వాటిపై వచ్చిన ప్రతిస్పందనల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ చర్యలతో ప్రభుత్వానికి ప్రజలలో చాలా మంచి పేరు వచ్చిందన్నారు. దానిని సహించలేక ప్రతిపక్షం ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలుచేసే ప్రచారాన్ని ఉధృతంగా చేస్తోందని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో వర్షాలు, వరదల మూలంగా ఏర్పడుతున్న కల్లోల పరిస్థితులను అరికట్టాలంటే ఇలాంటి చర్యలు తప్పవని ఆయన చెప్పారు. న్యాయస్థానానికి తగిన వివరణలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నదే తన ఉద్దేశమని ఆయన వివరించినట్లు తెలిసింది. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు, ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు కల్పించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. హైకోర్టు చేసిన వ్యాఖ్యలు గురించి ఆయన అభిషేక్ సింఘ్వీ సలహాలను కోరినట్లు సమాచారం. ఇటీవల జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఖర్గేను పరామర్శించిన రేవంత్ ఆయనతో రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను వివరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేసీ వేణుగోపాల్‌తో కూడా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై

(మిగతా 2వ పేజీలో)

## బిలియనీర్ల పెళ్లిళ్లకు వేల కోట్లు... పేదలకేమో అప్పులు!

బిలియనీర్ల పెళ్లిళ్లకు వేల కోట్లు...

పేదలకేమో అప్పులు!

అంబానీ కొడుకు పెళ్లికి ఖర్చు చేసిన డబ్బంతా పేదల సొమ్మే

హరియాణా ప్రచారంలో రాహుల్



న్యూఢిల్లీ, అక్టోబరు 1: పాతికమంది పారిశ్రామికవేత్తల కోసం మోదీ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ధ్వజమెత్తారు. భారత్‌లో కేవలం ఓ 25 మంది తమ (మిగతా 2వ పేజీలో)

## సూపర్ 6 అమలు చేస్తాం



ప్రతి హామీ నెరవేర్చి తీరుతాం: బాబు

ఇప్పటికే మెగా డీఎస్సీ వేశాం

పింఛను రూ.4 వేలకు పెంచాం

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు

పేదల జీవితాల్లో వెలుగే నా సంకల్పం

21 మంది ఎంపీలను గెలిపించారు..
వారే రాష్ట్రానికి సంజీవని: బాబు

కర్నూలు, అక్టోబరు 1 : 'జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పాలనంతా గాడి తప్పింది. ఖజానాలో చిల్లిగవ్వ లేదు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. వడ్డీనే రూ.లక్ష కోట్లు అవుతోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇటుక ఇటుక పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేంత వరకు ఓ సైనికుడిలా పని చేస్తానని స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమడలో ఆయన ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము స్వయంగా అందజేశారు. కుటుంబ సభ్యులతో మమేకమై వారి యోగ క్షేమాలు

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్‌కు ఓటు వేయనందుకే కూల్చివేతలు

నగర ప్రజలపైపగబట్టిన సీఎం రేవంత్‌రెడ్డి

పేదల ఇళ్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకోం...

గోల్నాకలో మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా

అంబర్‌పేట (హైదరాబాద్): కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష కట్టి వారి ఇళ్లు కూల్చివేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. అడ్డి మార్ గుడ్డి దెబ్బగా సీఎం అయిన రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా అడ్డగోలు పాలన చేస్తూ ఆక్రమణలంటూ పేదలను రోడ్డు పాలు

(మిగతా 2వ పేజీలో)

# పండగల విశిష్టత విద్యార్థులకి తెలియజేయాలి

## లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప






బాలాపూర్, వార్తమిర్రర్ : లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగూడ లో బతుకమ్మ సంబురాలు అంబురాన్ని అంటాయి . మంగళవారం లార్డ్స్ లో ప్రథమ వార్షిక చివరి రోజు కావడంతో తెలంగాణ లో జరిగే అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ... విద్యార్థులకి ఈ పండుగ యొక్క విశిష్టతను తెలియజేయడానికి స్కూల్ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు ఎంత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బతుకమ్మ తయారీ పోటీలో బతుకమ్మలను ఎంతో అందముగా తయారు చేశారు . విద్యార్థులు సిద్ధం చేసిన బతుకమ్మలు అందరి ఆకట్టుకున్నాయి .బతుకమ్మ ఆటలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఎంతో ఉల్లాసంగా కేరింతలతో పాల్గొన్నారు .విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి తెలుగమ్మాయి పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సిద్దా ల బీరప్ప మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చదువులు వెనుక పరిగెడుతూ పండుగలు సంప్రదాయాలు , ఆచారాలు మరిచి పోతున్నారన్నారు. అందుకే లార్డ్స్ పాఠశాలలో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పండగ యొక్క విశిష్టత తెలపటం జరగుతుందన్నారు. ఈ రోజు జరిగిన కార్ర్యమంలో పిల్లలు ప్రదర్శించిన బతుకమ్మలు, నృత్యాలు ఎంతో అకార్షించయని కితబు పలికారు. అదే విధంగా సంస్థ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుంచే మన పండుగలు గురించి నేర్చుకుంటే రేపటి తరంలో మంచి నడవడిక తో బావి తరానికి మెరుగైన పౌరులని అందించగలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సిద్దాల శ్రీలత ,ప్రిన్సిపల్ మరియన్ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, మణికొండ బ్రాంచిలో ప్రిన్సిపాల్ కె. నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆయన చేతులు బహుమతులు కూడా ప్రదానం చేశారు.

# గుడి, మసీదు, దర్గా.. రోడ్లపై ఉన్న నిర్మాణాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లను ఆక్రమించి నిర్మించిన ఏ మత సంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మత విశ్వాసాల కంటే ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమని సర్వోన్నత న్యాయస్థానం చెప్పింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇళ్లు, స్థలాల్లో బుల్డోజర్ చర్యలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ మంగళవారం విచారణ జరపింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ లౌకిక (సెక్యూలర్) దేశమని.. మతాలతో సంబంధం లేకుండా ఆక్రమణల తొలగింపు, బుల్డోజర్‌తో చర్యలు అందరికీ ఒక్కటేనని పేర్కొంది. మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీలకు వేర్వేరు చట్టాలు ఉన్నాయని తెలిపిన ధర్మాసనం.. వీటికి ఆన్‌లైన్ పోర్టల్ కూడా ఉండాలని తెలిపింది. వాటిలో డిజటలైజ్ రికార్డులు అందుబాటులో ఉంచడం ప్రజలు అన్నీ తెలుసుకోగలరని వెల్లడించింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వాల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. క్రిమినల్ కేసులో నిందితుడిగా ఉండటమే బుల్డోజర్ చర్యను ఎదుర్కోవడానికి కారణమా అని ధర్మాసనం ఆయన్ను అడగ్గా.. 'కచ్చితంగా కాదు. అత్యాచారం, ఉగ్రవాదం వంటి ఘోరమైన నేరాల్లో నిందితులైనా సంబంధం లేదు. ఒక్కరోజు ముందు నోటీసు జారీ చేసి ఇంటి గోడపై అంటించినా పరిగణలోకి తీసుకోం. ముందే చట్టాన్ని అతిక్రమంచి ఉంటేనే చర్యలు తీసుకొంటాం' అని తెలిపారు. అలాగే ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఒక వర్గానికి సంబంధించిన కొన్ని ఉదంతాల ఆధారంగా కోర్టు ఆదేశాలు జారీ చేడంపై తాము ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ..' మనది సెక్యూలర్ దేశం. మా మార్గదర్శకాలు మతం, జాతి, వర్గాలకు అతీతంగా ఉంటాయి. అందరికీ వర్తిస్తాయి. ఇక ఆక్రమణల విషయానికి వస్తే మేము ఇప్పటికే చెప్పాం. రోడ్డు, ఫుట్‌పాత్, జలాశయం, రైలు పట్టాపై ఏదైనా మత సంబంధమైన నిర్మాణం ఉంటే అది దర్గా, గుడి, మసీదు, గురుద్వారా ఏదైనా.. ప్రజలకు ఆటంకంగా మారకూడదు. అక్రమ నిర్మాణాల విషయంలో మతంతో సంబంధం లేకుండా అందరికీ ఒక్కటే చట్టం వర్తిస్తుంది' అని వ్యాఖ్యానించింది.

### సీఎం సిద్ధరామయ్య సతీమణి యూటర్న్

యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఏదైనా నేరంలో ఉండటమే వ్యక్తి ఇంటిపై బుల్డోజర్ చర్యలు తీసుకోవడానికి ఆధారమా..? అని ఆయన్ను బెంచ్ ప్రశ్నించింది. దీనికి మెహతా స్పందిస్తూ.. "కచ్చితంగా కాదు. అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులైనా సంబంధం లేదు. ఒక్కరోజు ముందు నోటీసు జారీ చేసి ఇంటి గోడపై అంటించినా పరిగణలోకి తీసుకోం. ఇది ముందే జరిగిఉంటేనే చర్యలు తీసుకొంటాం" అని పేర్కొన్నారు. ఇక యూన్ రిపోర్టర్ సీనియర్ న్యాయవాది బృందా గ్రోవర్ ఇళ్ల లభ్యతపై వాదనలు వినిపించగా.. దీనికి సొలిసిటర్ జనరల్ మెహతా అభ్యంతరం చేశారు.'ఈ విషయాన్ని అంతర్జాతీయకరించాల్సిన అవసరం లేదని, మన రాజ్యాంగానికి, దేశ న్యాయస్థానాలకు తగినంత శక్తి ఉందన్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ ఏజెన్సీ జోక్యం అవసరం లేదు" అని పేర్కొన్నారు. పిటిషనర్లలో ఒకరి తరఫు సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదిస్తూ.. బుల్డోజర్ చర్యను నేరాల నిర్మూలన చర్యగా ఉపయోగించకూడదనేది తన ఏకైక ఉద్దేశమని అన్నారు. మైనారిటీలపై బుల్‌డోజర్ చర్య చాలా తక్కువగా ఉంటుందని మెహతా అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. 'వారు ఒకరు ఇద్దరు లేరని.. 4.45 లక్షలు ఉన్నారని తెలిపింది. చివరగా.. కూల్చివేతలకున ఏఆరోపణలు ఆధారం కూకూడదని, పౌర నిబంధనలను ఉల్లంఘించిన కేసుల్లో మాత్రమే కూల్చివేతలు జరగాలని కోర్టు స్పష్టం చేసింది. అలాగే కోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదన్న గతంలో జారీ చేసిన మధ్యంతరు ఉత్తర్వులను పొడిగించింది



# 68.72% పోలింగ్

### జమ్మూ కశ్మీర్‌లో ముగిసిన ఓటింగ్

### మూడో దశలో రికార్డు స్థాయిలో పోలింగ్

### మూడు దశల్లో కలిపి మొత్తం 64.45%

### జమ్మూ కశ్మీర్ మూడో దశలో 68.72% పోలింగ్

జమ్మూ/శ్రీనగర్, అక్టోబరు1: జమ్మూ-కశ్మీర్‌లో మంగళవారం చివరిదైన మూడో దశ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడో దశలో 68.72%, మొత్తంగా(మూడు దశల్లో కలిపి) 64.45 శాతం ఓటింగ్ నమోదైంది. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూ, కశ్మీర్‌ల్లోని ఏడు జిల్లాల్లో ఉన్న 40 నియోజకవర్గాల్లో మూడో దశ ఓటింగ్ జరిగింది. ఆర్టికల్ 370 అధికరణం రద్దు కారణంగా తొలిసారి ఓటు హక్కు పొందిన పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులు, వాల్మీకీ సమాజ్, గోరా? సామాజిక వర్గం ఓటర్లు ముందుగానే లైన్లలో నిల్చొన్నారు. ఇది 'చరిత్రాత్మక సందర్భమ'ని వారు అన్నారు. కశ్మీరీ శరణార్థుల కోసం ఢిల్లీలో నాలుగు, ఉధంపూర్ జిల్లాలో ఒకటి, జమ్మూలో 19, మొత్తం 24 ప్రత్యేక పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల కోసం 400కుపైగా కంపెనీల దళాలను నియమించారు.

# కాలి నడకన కొండకు పవన్

ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని పరిశీలిస్తారు. అక్కడ నుంచి గెస్ట్‌హౌసకు చేరుకుంటారు. గురువారం సాయంత్రం తిరుపతిలో జరగనున్న వారాహి సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నివేదికలు వచ్చిన పేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. సెప్టెంబరు 22 నుంచి 11 రోజుల పాటు ఆయన దీక్షలో ఉన్నారు.

# సూపర్ 6 అమలు చేస్తాం

అడిగి తెలుసుకున్నారు. కష్టసుఖాల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 'ప్రజావేదిక పేదల సేవలో' సభలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. పేదల జీవితాల్లో వెలుగు చూడాలన్నదే తన సంకల్పమని చెప్పారు. 'పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్ నుంచే ఇస్తానని ఎన్నికల్లో చెప్పినట్లు ఒకేసారి రూ.7 వేలు పంపిణీ చేశాను. మన ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే రూ.12,500 కోట్లు పంపిణీ చేశాం. ఏడాదికి రూ.35 వేల కోట్లు ఖర్చవుతుంది. ఈ పథకాన్ని శాశ్వతంగా కొనసాగిస్తాం..' అని తెలిపారు. ఇంకా ఏమన్నారంటే..

### అనుసంధానంతో కరువు, వలసలు ఉండవ్..

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మిగులు జలాలు రాయలసీమ ప్రాంతానికి వాడుకునే అవకాశం ఉంటుంది. గోదావరి, పెన్నా అనుసంధానం చేస్తే సీమ సస్యశ్యామలమై కరువు, వలసలు ఉండవు. అందుకే పోలవరాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాం. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా మిగులు జలాలను రాయలసీమకు మళ్లించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి తీరుతాం. హైదరాబాద్ తరహాలో అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 2019లో టీడీపీని గెలిపించి ఉంటే.. ఇప్పటికే పోలవరం, అమరావతి పూర్తయ్యేవి. ఆ ఎన్నికల్లో ఓటర్లు తప్పు చేసి జగన్‌ను గెలిపిస్తే.. రాష్ట్రాన్ని ధ్వంసం చేయడమే కాదు.. ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా మొత్తం దోచుకెళ్లాడు. అందుకే ఆయన్ను ఎస్కోబార్ అన్నాను. మొన్నటి ఎన్నికల్లో నేను, పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి పోటీ చేస్తే అపూర్వమైన విజయాన్ని అందించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలి. పరిశ్రమలు రావాలి. జగన్ ఈ రెండింటినీ నిర్వీర్యం చేశారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. పరిశ్రమలు పెట్టాలనుకున్నవారు భయంతో పారిపోయారు. మళ్లీ మనం అధికారంలోకి వచ్చాక ఈ రెండు రంగాలపై దృష్టి పెట్టాం. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని ఇంట్లో ఉంటూ పని చేసుకునేలా వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని అభివృద్ధి చేస్తాం.

### హామీలు ఒక్కటొక్కటిగా అమలు..


ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తాం. కూటమి అధికారం చేపట్టగానే 16,300 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ఇచ్చాం. డిసెంబరులో పరీక్షలు పూర్తి చేసి ఉద్యోగాలు ఇస్తాం. పింఛన్లు రూ.4 వేలకు పెంచాం. దీపావళి నుంచి ఏటా ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం. అన్న క్యాంటీన్లు 175 పెట్టాం. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసి పేదలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. డిసెంబరులో స్కిల్ సెన్సస్ పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి రైతుల భూములతో ఆడుకుంటే మన ప్రభుత్వం రాగానే ఆ యాక్టును రద్దు చేశాం. రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తాం. నాణ్యమైన మద్యం క్వార్టర్ సీసా రూ.99కే అందజేస్తాం. అదే క్రమంలో మద్యం అలవాటు మార్చేసేందుకు రూ.100 కోట్లతో ఓ పథకాన్ని తీసుకొస్తున్నాం. ప్రతి ఇంటికీ 200 యూనిట్లకు సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం. వరద బాధితులకు ప్రజలు అండగా నిలిచారు. ప్రభుత్వం రూ.650 కోట్లు ఖర్చు చేస్తే ప్రజలే రూ.436 కోట్లు అందించి ఆదుకున్నారు.

### బాధితులకు అండగా చంద్రన్న అడిగిన వెంటనే ఆటో, ఇల్లు మంజూరు

పత్తికొండ మండలం పుచ్చకాయలమడలో వితంతు మహిళ తలారి గంగమ్మకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు డిగ్రీ పూర్తి చేస్తే.. చిన్న కుమారుడు ఆటో నడుపుతున్నాడు. తనకు ఇల్లు, కొడుకు ఉపాధి కోసం ఆటో ఇవ్వాలని ఆమె కోరగా.. అక్కడే మంజూరు చేస్తూ ఎలక్ట్రిక్ ఆటో అందజేయాలని కలెక్టర్ రంజిత్ బాషాను సీఎం ఆదేశించారు. వృద్ధుడు చింతకాయల వెంకటేశ్ ఇంటికి వెళ్లగా.. తమకు ఉండడానికి ఇల్లు లేదని, ఓ ఇల్లు మంజూరు చేయాలని కోరగా.. చంద్రబాబు స్పందించి ఇంటిని మంజూరు చేశారు. అలాగే పొలంలో బోరుబావి తవ్విస్తానని చెప్పగా.. బోరు తవ్వితే ఉప్పునీళ్లు పడతాయని.. తమకు అది వద్దని ఆ రైతు చెప్పడంతో చలించిపోయిన ముఖ్యమంత్రి.. గ్రామానికి సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా కాలువ ద్వారా ఊరంతా సాగునీరు అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పుచ్చకాయలమడను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

### పల్లె ప్రగతికి పెద్దపీట

గ్రామ సీమల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఒకేరోజు 11,320 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టాలని మిత్రుడు పవన్ కల్యాణ్ ఆలోచించారు. ఇది మంచి ఆలోచన అని చెప్పి ముందుకెళ్లాం. దేశంలోనే ఇదో రికార్డు. పల్లె అభివృద్ధికి రూ.990 కోట్లు ఇచ్చాం. కేంద్రం ద్వారా మరో రూ.1,200 కోట్లు ఇచ్చేలా ప్లాన్ చేశాం. ఒకనాడు జనాభా తగ్గాలని నేనే చెప్పాను. ఇప్పుడు జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. పిల్లలు తగ్గిపోవడంతో వృద్ధులు పెరుగుతున్నారు. కొన్ని దేశాలు ముసలిదేశాలుగా మారాయి. రాష్ట్రం ఆ పరిస్థితికి రాకుండా ఉండేందుకు జనాభా పెంచుకోవలసిన అవసరం



# వందేళ్లు పూర్తి చేసుకున్న జిమ్మీ కార్టర్

వాషింగ్టన్, అక్టోబరు 1: అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మంగళవారంతో నిండు నూరేళ్లు పూర్తి చేసుకున్నారు. 101వ పడిలోకి అడుగుపెట్టారు. తద్వారా అమెరికా అధ్యక్షుడిగా పనిచేసినవారిలో వంద సంవత్సరాలు జీవించిన ఏకైక వ్యక్తిగా రికార్డులకెక్కారు. జిమ్మీ కార్టర్ 1924 అక్టోబరు 1న జార్జియాలో జన్మించారు. 1977-81మధ్యలో అమెరికాకు అధ్యక్షుడిగా పనిచేశారు. 2022లో కార్టర్‌కు నోబెల్ బహుమతి వచ్చింది.



## బతుకమ్మ సంబరాలలో అనాజీపూర్ (జెడ్ పి హెచ్ ఎస్) పాఠశాల విద్యార్థులు

### - పువ్వులను పూజించే సంస్కృతి చాలా గొప్పది: పి ఆర్ టి యు అధ్యక్షులు సురేంద్ర మోహన్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనాజీపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో "బతుకమ్మ" "సంబురాలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల విద్యార్థినులు,ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి , పి ఆర్ టి యు భువనగిరి మండల అధ్యక్షులు సురేంద్ర మోహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ తెలంగాణలో పువ్వులను పూజించే సంస్కృతి గణనీయమైనదని కొనియాడారు గౌరీదేవి అనుగ్రహంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ రాజశేఖర్, మదన్, కొండల్ రెడ్డి, సత్యనారాయణ , శ్రీశైలం, అరుణ, డా, మంజుల, సి ఆర్ పి ఝాన్సీ, పి టి ఐ రేణుక తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు



## మృతి చెందిన సదరపల్లి అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

### - స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సదరపల్లి అంజయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మృతిచెందిన సదరపల్లి అంజయ్య కుటుంబానికి తక్షణ సహాయం కింద 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో యాదాద్రి భగీరథ ఆత్మ గౌరవ భవన్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, బొడ్డుపల్లి బిక్షమయ్య, శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కర్ణాకర్ గౌడ్, నీళ్ల శ్రీశైలం గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఏ రాష్ట్రంలో రైతు రుణాలు మాఫీ చేసిందో చెప్పాలి.. కె ఎల్ ఆర్

### -కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను ఎక్కడ ఇచ్చింది?.

### - బిజెపి నాయకుల దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరు



రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలోమాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బిజెపి పార్టీ నాయకులను ప్రశ్నించారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్తారు కేఎల్ఆర్ జోష్యం చెప్పారు



## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ప్రేమ వివాహం

కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి రమ్య హాస్పిటల్ లో వర్క్ చేస్తున్న ఇద్దరు ఇస్లావత్ తిరుపతి గుమ్మకొండ శిరీష గత మూడు సంవత్సరాలు ప్రేమించుకున్నారు అమ్మాయి ప్రేమను అబ్బాయి నిరాకరించడంతో గుమ్మకొండ శిరీష కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఇస్లావత్ తిరుపతి మీద కంప్లీట్ చేయడం జరిగింది. అమ్మాయికి న్యాయం జరిగే విధంగా కల్వకుర్తి సి ఐ నాగార్జున, కల్వకుర్తి ఎస్ ఐ మాధవ రెడ్డి అబ్బాయిని అమ్మాయి ఫ్యామిలీ పిలిపించి ఇరు ఫ్యామిలీలకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రేమ అనేది గుడ్డిది కులం అనేది అడ్డు రాదని ఈ దేశంలో ఎవ్వర్నీ ఎవరైనా ప్రేమించుకునే హక్కు ఉంది. కాబట్టి చావుతోని పరిష్కారం కాదు ఇంకా మీకు ఎంతో భవిష్యత్తు ఉంది. మీరు బాగుంటేనే మీ ఫ్యామిలీ లు బాగుంటాయి. అబ్బాయి అమ్మాయికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి మీరు ఒకరిని ఒకరు ఇష్టపడ్డారు మీరు మంచిగా ఉండి కలిసి ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే చట్టం అనేది ఒకటుంది న్యాయం అనేది పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించవచ్చు అన్ని విధాలా ఆదుకుంటాం అని నచ్చజెప్పి ఇరు ఫ్యామిలీ లకు మీరు బాగుంటేనే మీ పిల్లలు బాగుంటారు పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకొచ్చి కుల పెద్దల సమక్షంలో ప్రేమ వివాహ వివాహం చేసిన సీ ఐ నాగార్జున సాగర్ ఎస్ఐ మాధవ రెడ్డి కి ఇరు ఫ్యామిలీలు ప్రత్యేకమైన పెద్దలు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# వైద్య సిబ్బంది పోస్టులను పెంచి పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలి

### ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ,అక్టోబర్:- 1( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రల్లో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈరోజు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని వారు సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చే పేద ప్రజానికం పూర్తి వైద్యాన్ని ఇక్కడనే అందించే విధంగా ఆస్పత్రులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈమధ్య కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ రోగులు ఎక్కువ మొత్తంలో వస్తున్నటువంటి ఈ పరిస్థితులలో డయాలసిస్ మిషన్లను పెంచే ప్రయత్నాలు జరగాలని వారు సందర్భంగా కోరారు. అంతేకాకుండా రోగులకు అందించేటటువంటి ఆహారంలో రోగులకు అందించే నీళ్ల విషయలో నాణ్యతను పాటించాలని వారు కోరారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశాలు తరచుగా జరగాలని దాని ద్వారా ఆసుపత్రికి ఎటువంటి సౌకర్యాలు అవసరమవుతాయి అనే విషయంలో చర్చ జరుగుతుందని అటువంటి చర్చ జరగాలని జరిగే విధంగా సమావేశాలు నడపాలని వారు సూచించారు. అదేవిదంగా ఇంత పెద్ద ఆసుపత్రి లో జనరేటర్ సౌకర్యం పూర్తి స్థాయి లో లేకపోవడం బాధాకరం అని వెంటనే జనరేటర్ ఆసుపత్రి



మొత్తానికి అందుబాటులో ఉంచాలని తెలిపారు.సిటీస్కాన్, ఆల్ట్రా సౌండ్, లాంటి సౌకర్యం వెంటనే కల్పించి రోగులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆసుపత్రి లో బెడ్ల కొరత లేకుండా, వైద్య%శీ% కోసం వచ్చేవారికి అన్ని రకాల సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేసారు. గర్భిణీ స్త్రీ ల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారికీ అన్ని వేళలో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు వారితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్,గౌతంరెడ్డి, లక్ష్మి నారాయణ, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలలో స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు

### - తెలంగాణలో పువ్వులను పూజించే సంస్కృతి చాలా గొప్పది : రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఏర్పాట్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తీరక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మలను కళాశాలలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ తెలంగాణలో పువ్వులను పూజించే సంస్కృతి గణనీయమైందని కొనియాడారు, గౌరీ దేవి అనుగ్రహంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు



## గోల్నాక డివిజన్లో మూసీ నిర్వాసితులతో సమావేశమైన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...అంబర్పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్లోని మూసి నిర్వాసితులతో సమావేశమైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, కల్వకుంట్ల తారక రామారావు. ఈ సందర్భంగా మూసి నిర్వాసితులు కేటీఆర్ కు తమ బాధలను విన్నవించుకున్నారు. మాకు మీరే న్యాయం చేయాలి అని ప్రాదేహ పడ్డారు. మేము కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోయాము అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ మా పార్టీ, మా ఎమ్మెల్యేలు అందరము పేదల పక్షాన ఉంటామని మీరు ఎవ్వరు ఇబ్బంది పడవద్దు అని, మీ ఆస్తులను తప్పకుండా కాపాడుతాము అని కేటీఆర్ మూసి నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస యాదవ్, ఎల్ బి నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 1 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సదురుపల్లి అంజయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.వారి మృతదేహానికి పూలమాల నివాళులర్పించి వారి కుటుంబానికి హార్దిక సాయంగా5000 రూపాయలు అందజేసిన ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మ%శీ%ధుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే యాదయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,రాత్తుపల్లి యాదయ్య, ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలివేరు వీరేశం, యూత్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్, రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## గోల్డ్ మెడల్ అందుకున్న రాయికల్ వాసి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రాంతానికి చెందిన శ్రీపతి లక్ష్మి నారాయణ భాగ్య ప్రథమ కుమారుడు డా.శ్రీపతి మారుతి ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సాహిత్యంలో తాను చేసిన పరిశోధనకు గాను బెస్ట్ థీసిస్ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సోమవారం నిర్వహించిన 24వ స్నాతకోత్సవంలో భాగంగా డా.కె.కామేశ్వరి దేవి మెమోరియల్ అవార్డు పేరు మీదుగా ప్రధానం చేసే ఈ బంగారు పతకాన్ని యూనివర్సిటీ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ జగదీశ్వర్ రావు, ఏఐసిటిఈ చైర్మన్ టి.జి. సీతారాం, తెలంగాణ గవర్నర్ శ్రీ.జిష్ణు దేవ్ వర్మ, యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ ఎల్ .నరసింహారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. డా.శ్రీపతి మారుతి తెలుగు సాహిత్యంలోని విమర్శన రంగంలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు.ప్రస్తుతం డాక్టర్ శ్రీపతి మారుతి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లల మర్రి రాములు పర్యవేక్షణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెల్లోగా విధులు నిర్వహిస్తున్నారు.బంగారు పతకాన్ని అందుకున్న డాక్టర్ మారుతిని కుటుంబ సభ్యులు, గురువులు, బంధుమిత్రులు ఈ సందర్భంగా అభినందిచారు.



## జాతీయ సమైక్యత క్యాంపుకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

సంస్థాన్ నారాయణపూర్, అక్టోబర్ 01( వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నందిని, విష్ణువర్ధన్ బెంగళూరు 7 రోజుల ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత క్యాంప్ కు ఎంపికై, విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేసారు. అనంతరం ప్రిన్సిపాల్ మాతేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులందరు స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు మంగ్యానాయక్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ముత్యాలు, మాధవి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

### - గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి దసరా సెలవులు కావడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు పూల బతుకమ్మలను తయారు చేసి నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, రజాకార్లు మహిళలపై చేసిన అరాచకాలు ఈ పండుగతో గుర్తుకు వస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ను ఇస్తుందని, అన్ని విషయాలలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు రావాలని, నేర్చుకోవాలని అన్నారు. తెలంగాణ నిధులు, నియామకాలు, స్వావలంబన, స్వాభిమానం, ప్రాంతీయాభిమానంతో ఏర్పడినదని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలలు అధిరోహించాలని అన్నారు. చదువు తోనే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. అనంతరం బతుకమ్మ లను నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, సీనియర్ ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం, హన్మంతరావు, రమేష్ రెడ్డి, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, సిదేం లింగయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయి అక్రమ రవాణా కేసులలో ఉన్న నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 1 వార్త మిర్రర్,

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న గంజాయి కేసుల గురించి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పెండింగ్లో ఉన్న గంజాయి అక్రమ రవాణా కేసుల ప్రస్తుత స్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించారు.గౌరవ కోర్టు వారికి సరైన పత్రాలను సాక్ష్యాదారాలను సమర్పించి నిందితులకు కచ్చితంగా శిక్షపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మత్తు పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన %ు+చీూదీ% వారి సలహాలు సూచనలతో ఎప్పటికప్పుడు జిల్లాలో నమోదైన గంజాయి కేసులలో పురోగతిని సాధించాలని తెలియజేసారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసుకొని గంజాయి అక్రమ రవాణాను మరియు గంజాయి సేవించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని వినతిపత్రం అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 01

చౌటుప్పల్ మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామం బ్రహ్మంగారి గుడి ప్రహరీ గోడ ప్రక్కన కొంతమంది గది నిర్మాణం చేసినారని,దానివలన అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నదని ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని తంగడిపల్లి గ్రామవాసులు అందజేశారు, అంతేకాకుండా రోడ్డును ఆక్రమించి గదిని నిర్మాణం చేయడం వలన ఆ రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.వేణుగోపాల స్వామి,బ్ర హ్మంగారి గుడులకు వచ్చే మహిళ భక్తులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నదని పలువురు భక్తులు భావిస్తున్నారు.కాబట్టి అనుమతులు లేకుండా రోడ్డును ఆక్రమించి నిర్మించినగదిని తొలగించాలని వినతిపత్రంలో తెలియజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో గోవిందా చారి,శ్రీనివాస్ చారి,కృపాచారి, మాధవాచారి అనంత చారి వెంకటాచారి ,ఓంకారాచారి, పోలోజు పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు

## దసరా సెలవులని విద్యార్థులు సరదాలకు కాకుండా క్రీడలకు కేటాయించాలి

### రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఈ దసరా సెలవుల్లో విద్యార్థులు యువకులు క్రీడలకు సమయం కేటాయించాలని తెలిపారు, ఈ దసరా సెలవుల్లో సరదాలకు సంతోషాల కో కేటాయించకుండా క్రీడల పై దృష్టి సారించాలని తెలిపారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రభుత్వ దసరా సెలవులని మనకు అనుకూలంగా మలుచుకోవాలని విద్యార్థులకు సూచించారు, దసరా సెలవుల్లో గ్రామాల్లోని స్నేహితులతో దుర్గామాత పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ మిగిలిన సమయాన్ని వృధా చేయకుండా మీరు పెట్టుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. యువత క్రీడలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని సూచించారు రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సముద్రం శీను

### - నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు నర్రి స్వామి.

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 1:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాసమల్ల సముద్రం శ్రీను తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు, ఈ యొక్క కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి కురుమ విచ్చేసి నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా ఎన్నికైన సముద్రం శీను మాట్లాడుతూ ఈ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఉపాధ్యక్షులుగా నాకు బాధ్యతలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు బీసీ ఎస్టీ ఎస్సీ వర్గీకరణ కు ఎప్పుడు కృషి చేస్తూ ఉండేవారిని ప్రతినిధ్యం ప్రజల పక్షాన ఉంటానన్నారు, గతంలో ఆర్ కృష్ణయ్య తో పాటు బిసి సంఘంలో పనిచేసిన నాయకుడుగా గుర్తింపు ఉంది రెండు రాష్ట్రలకు యువజన ఉపాధ్యక్షులుగా పని చేశానని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఇటికల కార్తీక్,ఇటికల అనిల్,కొప్పు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతుబంధు, రైతుబీమా,పాల బిల్లులు చెల్లించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

### కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి,కడ్తాల్,అక్టోబర్ 1వార్త మిర్రర్ ప్రతినిధి:-దసరా లోపు తెలంగాణ రైతాంగానికి రైతుబంధు,రైతు భీమా,పాల బిల్లులు చెల్లించకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ పై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున మహాధర్నా చేపడతామని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం కోసం అడ్డమైన హామీలను ఇచ్చి,తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నడ్డి విరిసే కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్ పూర్తయి రబీ సీజన్ ప్రారంభం అవుతున్నా కూడా ఇంతవరకు రైతుల ఖాతాలో రైతుబంధు పడలేదని అన్నారు.అలాగే తెలంగాణలో మరణించిన రైతులకు రైతుబీమా కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే తెలంగాణ రైతులనడ్డి విరిచేసిందని అన్నారు. అలాగే పాడి రైతులకు పాల బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని అన్నారు.దసరా లోపల రైతులకు రైతుబంధు రైతు భీమా పాల బిల్లులు చెల్లించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ



వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి,రైతు కోఆర్డినేటర్ వీరయ్య,డైరెక్టర్ సేవ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు మంగళపల్లి నరసింహ, వెంకటేష్ ,పాండు నాయక్, ముత్యాలు, అంజి, బిక్షపతి, భీమన్, మహేష్, లక్ష్మణ్, శ్రీను ,రాజు ,శ్రీకాంత్,మల్లేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా తో చితికిన హాకర్స్ బతుకులు

### పేపర్ బాయ్స్ ని ప్రభుత్వాలు ఆదుకోవాలి

### నాడు గణం... నేడు దారుణం

### ఆర్థికంగా చితికి పోతున్న పేపర్ వెండర్స్

### ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,సెప్టెంబర్ అక్టోబర్1:పేపర్ బాయ్స్ ( హకర్స్ ) ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ముఖ్యుల సమావేశాన్ని చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో నిర్వహించారు.రాష్ట్ర నాయకులు సత్యం రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశామని,ఎలక్షన్లప్పుడు మేమున్నామంటూ మమ్మల్ని గెలిపించండి అని వచ్చిన నాయకులు గెలిచిన తరువాత మా సమస్యలే పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో దాదాపు 28 వేల కుటుంబాలు పేపర్ వేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని మమ్మల్ని గుర్తించాలని ప్రభుత్వానికి వేడుకున్నారు.రోడ్డుమీద వెళ్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుంచి ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.గ్రేటర్ నాయకులు మధు సూదన్, లింగమూర్తి,వెంకటరమణలు మాట్లాడుతూ చిమ్మ చీకట్లో చీల్చుకుంటూ సూర్యుడు ఉదయించక ముందే సార్ పేపర్ అంటూ రీడర్ తలుపు తట్టి నిద్రలేపి వార్తను చేరవేసే పేపర్ వెండర్ పరిస్థితి నేడు దయనీయంగా మారిపోయింది.కరోనా రాకముందు వారి జీవనం వారు సాగించుకుంటూ మిగతా పదిమంది జీవితాల్లో వెలుగు నింపుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్న పరిస్థితి నుండి నేడు పేపర్ వ్యాపారం చేయాలో వదిలేయాలో తెలవక బతుకీడు స్తున్న పరిస్థితి దాపురించిందన్నారు.దాదాపు నాలుగు ఐదు దశాబ్దాల నుంచి పేపర్




వ్యాపారం చేసుకుంటూ చలి అనక వాననక ఉదయం నాలుగు గంటలకు లేచి రోడ్డు ఎక్కితే గ్యారెంటీ లేని జీవితంతో బ్రతుకుతున్నాము.నేడు మా పేపరు వ్యాపారుల పరిస్థితి చాలా దయనీయంగా మారిపోయింది. ప్రభుత్వం మాకు తెలంగాణ పేపర్ డిస్ట్రిబ్యూటర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మమ్మల్ని ఆదుకోవాలని అని వారు కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 28 వేల కుటుంబాలు చేతులెత్తి వేడుకుంటున్నాయని అన్నారు.పెరిగిపోయిన పెట్రోల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు బాయ్స్ మెయింటెనెన్స్ చాలి చాలని లాభాలతోటి బ్రతుకునీడుస్తున్నాం.ప్రభుత్వం ఈ బైకులు సబ్సిడీలో ఇవ్వాలని,అంతేకాకుండా ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని,మహిళా సంఘాలక ఇచ్చినట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేపర్ వెండర్స్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ సమస్యలపై స్పందించి పరిష్కారం చూపి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ న్యూస్ పేపర్ ఆకర్ష అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ,సురేష్ రెడ్డి,హమీద్,నరేష్, దశరథ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకోవాలి

### విద్యార్థులతో కలిసి ఆడిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,అక్టోబర్:-1 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఎస్,ఆర్ డి జి స్కూల్, డవ్ హిల్ స్కూల్ లలో పాఠశాలలకు సెలవులు ఉండటంతో మంగళవారం విద్యార్థులతో బతుకమ్మ వేడుకలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ పూజించి పూజించి విద్యార్థినులతో బతుకమ్మ ఆడారు.అనంతరం మాట్లాడుతూ మన తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలను ముందుగానే ఇలా చిన్నారులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రేపటి నుంచి మొదలయ్యే ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మ వరకు జరిగే ఈ 9 రోజుల బతుకమ్మ ఉత్సవాలను మన మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచుల అందరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచులకు ,ప్రజలకు అందరికీ ముందస్తు బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డి, శేఖర్ రెడ్డి, ఎస్ ఆర్ డి జి ప్రిన్సిపల్, డోహిల్స్ స్కూల్ ప్రిన్సిపల్, శ్రీనివాస చారి పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ప్రపంచంలో భారత ను తిరుగులేని శక్తిగా మార్చడమే బీజేపీ లక్ష్యం

### – సభ్యత్వజి నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 1 :( వార్త మిర్రర్) నారాయణపూర్ మండలం లోని వావిల్లా పల్లి,చిల్లాపురం గ్రామా పరిధిలోని వివేకానంద శక్తి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోదీ నాయకత్వనా అన్ని రంగాల్లో ముందుండలాని అనేక భారత ప్రయోజిత నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది.ప్రపంచంలో భారత ను తిరుగులేని శక్తిగా మార్చడమే బీజేపీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నది.అంతర్జాతీయంగా దౌత్య సంబంధాలతో ప్రపంచ దేశాలతో సన్నిహిత్యాన్ని ఏర్పాటు చేసుకొని శాంతి కి ప్రాధాన్యతను ఇచ్చే దేశంగా భారతును ముందుకు నడిపిస్తున్నారు.విధ్వంసకన్నా ఉత్పత్తిని మిన్న అని ప్రపంచ వేదికలపైన పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే ఏ దేశం బాగుపడలేదు భారత్ ఉగ్రవాదులను తయారు చేసే దేశాలకు,వ్యవస్థలకు భారత్ వ్యతిరేకి అని మోదీ చెపుతున్నాయి.కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విదేశాల్లో భారత ప్రతిష్టాను దిగజార్చుతున్నాడు అనే విషయం గ్రామీణ స్థాయికి చేరింది. కాబట్టి దేశం కోసం ధర్మంగా పోరేడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అనే విషయం గుర్తుంచుకొని బీ.జే.పీ లో చేరండి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ ప్రముఖ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర నర్సింహ,వంగరి రఘు,శక్తి కేంద్రం ఇంజర్జ్ జిల్లా కార్యగార్గ సభ్యుడు దాసోజు వెంకటా చారి,జిల్లా నాయకుడు జక్కర్తి భిక్షం, మండల యువ మోర్చా అధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థకి మొదటి ప్రాధాన్యతనిస్తా



కల్వకుర్తి అక్టోబర్1వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో విద్యార్థి నుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను టాస్క్ సీ.ఓ.ఓ, మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.శిధిలావస్థలో ఉన్న బాత్ రూమ్ ల తలుపుల సమస్యను గురించి తెలుసుకొని వెంటనే పరిష్కారంగా 24 గంటల్లోనే నూతన డోర్లు పెట్టించినందుకు గాను విద్యార్థినులు తల్లి దండ్రులు పాఠశాల యాజమాన్యం సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థినులతో మమేకమైన రాఘ వేం దర్ రెడ్డి గారు టీచర్ల పాత్ర,జ్ఞానం విలువ, తల్లిదండ్రుల త్యాగం గురించి మాట్లాడుతూ, అక్కడున్న వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొన్నారు.సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట సమయం లోపు తన వంతుగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం,మాజీ సర్పంచ్ లు పంతుల,లాలు,మాజీ ఎంపిటీసీ గన్యా,ఉప సర్పంచ్ దేశ్య,నాయకులు లాలు ,శ్రీను, లక్ష్మణ్,లోక్యా ,జయరాం, నర్సింగ్, రఘు,ఉపేందర్, కొండల్, రమేష్ ,వెంకట్ రెడ్డి,తరుణ్ స్వామి ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 1 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రనికి చెందిన గోసుకొండ యాదగిరి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా వారికి 28500 రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,కుక్కల నరసింహ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయం షరీఫ్, ఉప్పల రాజయ్య,అందె యాదయ్య,రాచకొండ రమేష్ బాబు, అంతటి ఇస్తారీ,ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, అంద నరేష్, యాదవ్, సింగం కృష్ణ, రేవన పెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## కల్వకుర్తి సూర్యలత కాటన్ మిల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కె వి అభ్యర్థి ఘన విజయం

కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణం సమీపంలో ఉన్న సూర్యలత కాటన్ మిల్ వర్కర్స్ యూనియన్ లో కార్మికల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఐఎన్ టి యుసి అభ్యర్థిగా బృంగి ఆనంద్ కుమార్ బరిలో నిలవగా బిఆర్ఎస్ కెవి అభ్యర్థిగా ఆయినేని సూర్యప్రకాశ్ రావు నిలిచాడు. హెూరా హెూరి ఎన్నికల్లో బృంగి ఆనంద్ కుమార్ పై బిఆర్ఎస్ కెవి అభ్యర్థి ఆయినేని సూర్యప్రకాశ్ రావు 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముచ్చటగా 3 సారి గెలిపించిన కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశాడు.గతంలో కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశాడు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన అందుబాటులో ఉంటానని చెప్పారు.కార్మికులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



# కిష్టంపేట ప్రాథమికోన్నత పాఠశాల లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె తిరుమల రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.. విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా కోలాటాలతో ఎంతో ఆనందంగా నృత్యాలు చేస్తూ బతుకమ్మను నిమజ్జనం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు శ్రీలత, రాజమణి, ఎం. చంద్రశేఖర్, జయదేవ్ వర్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు....

# ఆకాశంలో అద్భుతం ఇద్దరు చందమామల దర్శనం

## చంద్రుడికి తోడుగా మరొక చంద్రుడు వచ్చాడు

## అర్ధరాత్రి ఒకటి 30 తర్వాత టెలిస్కోప్ లో వీక్షించవచ్చు



వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

ఆకాశంలో అద్భుతం కనిపిస్తుంది. అందరి మనసులు దోసెసే చందమామ మరో చిట్టి చందమామతో ఆకాశంలో కనువిందు చేస్తుంది. దీనిని మినీ మూన్ గా పిలుచుకుంటారు. చంద్రుడు పక్కనే మరో మినీ చందమామ అర్ధరాత్రి 1.30 తర్వాత టెలిస్కోప్ లో వీక్షించవచ్చు. రెండు నెలలపాటు చంద్రుడు చుట్టు చిట్టి చందమామ ప్రదక్షిణం చేయనుంది. భూమికి ఎన్ని సహజ ఉప గ్రహాలు అంటే చంద్రుడు ఒక్కడే కదా అని అంతా చెబుతాం. అయితే, ఇప్పుడు మరో మిని చంద్రుడు కూడా చంద్రుడికి తోడుగా వచ్చాడు. కొన్ని రోజుల పాటు భూమికి రెండు చంద్రులు ఉండ బోతున్నారు. నిన్న రాత్రి నుంచి ఈ "మిని మూన్" భూమి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంది. దీని పరిమాణం మన చంద్రుడితో పోలిస్తే 3,50,000 రెట్లు చిన్నది. చంద్రుడి వ్యాసం 3476 కి.మీ., మిని చంద్రుడి వ్యాసం కేవలం 10 మీటర్లు మాత్రమే. సాధారణంగా ఇది కంటికి కనిపించదు. ప్రత్యేకమైన టెలిస్కోపులతో చూడాల్సి వస్తుంది. అది కూడా తెల్లవారు జామున 1.30 గంటల తర్వాత దానిని గుర్తించవచ్చు. ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టదని నిర్ధారించారు. మినీ మూన్ భూమి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో దాదాపుగా రెండు నెలల పాటు పరిభ్రమిస్తుంది. సెప్టెంబర్ 30 నుంచి దాదాపు 2 నెలలు భూమి చుట్టూ తిరగనుంది..



# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1"స్వచ్ఛతా హి సేవా 2024" కార్యక్రమములో భాగంగా పురపాలక సంఘం రాయికల్ నందు మంగళవారం రోజు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి బస్తీ దవాఖాన వైద్యులు డా?? షబీర్ మహమ్మద్, వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోర హన్మాండ్లు, కమీషనర్ ఏ. జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి గంద్ర రమాదేవి, 4 వ వార్డు కౌన్సిలర్ శ్రీ తురగ శ్రీధర్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ శ్రీ కన్నాక మహేందర్, ఆరోగ్య సిబ్బంది, మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# దశదిన కర్మ కు హాజరైన యువనేత ధనసరి సూర్య

మంగపేట, అక్టోబర్ 1, వార్తమిర్రర్,

మంగళవారంరోజు మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామ పంచాయతీకి చెందిన చుంచుపల్లి పి.హెచ్.సి హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ మద్దెల పాపారావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులు అవ్వగా వారి నివాస%శీ% వద్దకు వెళ్లి ఆయన చిత్రపఠం కు పూలమాలవేసి నివాళులర్పించి ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళలా వారికి అండగా ఉంటాఅని భరోసా నిచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు దినసరి సూర్య ఈ కార్యక్రమంలో... మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి %డ% సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుర్సం రమేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, మండల సీనియర్ నాయకులు..కొమరం అబ్బయ్య, కాకర్ల శ్రీను, కొమరం బాలయ్య,బొచ్చు వెంకన్న యువజన కాంగ్రెస్ నాయకులు..మద్దెల ప్రవీణ్, బూర్గుల సతీష్, మూగల చంటి, రామకృష్ణ, గద్దల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా పిడిఎస్ యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ

## జార్జ్ జంపాల బాటలో ముందుకు సాగాలని వక్తల పిలుపు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 1 పి డి ఎస్ యు ఏర్పడి 50 వసంతాలు ముగించుకుంటున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల నుండి ఠాగూర్ ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అరుణోదయ డప్పు బృందాలతో, వేలాది మంది విద్యార్థులతో, హోరెత్తే నినాదాలతో అద్భుతమైన ప్రదర్శన నిర్వహించారు. "జీనా హైతో మర్నాసికో, కదం కదం పర్ లడ్నా సీకో" అంటూ జార్జి జంపాల అమరుల వారసత్వంతో విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా, ఉద్వేగంగా సాగారు. ఠాగూర్ ఆడిటోరియం దగ్గర చేసిన విద్యార్థి అమరవీరులకు ప్రధాన నాయకత్వం పుష్పాంజలి సమర్పించారు. అమరవీరులకు జోహార్లు తెలిపారు. పెద్దింటి రామకృష్ణ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షతన కోల్సే పటేల్ హైకోర్ట్ రిటైర్డ్ జడ్జ్, ప్రొఫెసర్ హరగోపాల్, పోటు రంగారావు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి, పూర్వ విద్యార్థి నాయకులు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొఫెసర్ ఖాసిం, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, నామాల ఆజాద్ పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ అనురాధ, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ,నాగిరెడ్డి, ఎం.హన్వేష్, ఎస్.ఎల్ పద్మ, అనిల్, ప్రవీణ్ తుల రాజేందర్, పూర్వ విద్యార్థి నాయకులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు వేదికపై ఆసీనులయ్యారు. ముందుగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామల ఆజాద్ అమరవీరులకు సంతాపం ప్రకటించగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. విద్యార్థుల పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ అభివాదం చేశారు. ఇదే సందర్భంగా వెలువరించిన "సమరశీల స్ఫూర్తి పిడిఎస్యు"అనే పుస్తకాన్ని కోల్సే పాటిల్, ప్రొఫెసర్ హరగోపాల్ లు ఆవిష్కరించారు.అనంతరం జస్టిస్ జీబీ.కోల్సే పాటిల్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి మాట్లాడుతూ ఈ దేశాన్ని అనేక సామ్రాజ్యవాద దేశాలు పాలించాయి.ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదం 200 సంవత్సరాల పాలించి ఈ దేశాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఈ స్థితికి కారణం సామ్రాజవాదపు దోపిడీ అన్నారు. దేశాన్ని ఏలిన పాలకులు కూడా దేశ ప్రజలని దోపిడి, పీడనలకు గురి చేశారన్నారు. అవినీతి,కుల, మతాలతో ధ్వంసం చేశారన్నారు. స్వాతంత్రం తర్వాత కూడా దేశాన్ని కులాలమయం చేశారన్నారు. అగ్రవర్ణ కుల ఆధిపత్యాన్ని కొనసాగించారన్నారు. బ్రాహ్మణీయ భావజాలాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మరింత దారుణాలకు పూనుకుంటుంది అన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారు. లక్షల కోట్ల బడ్జెట్లను ప్రజలకు కాకుండా సంపన్నులకు పంచు తున్నారు పంచుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను పాతరేస్తున్నారని అన్నారు. నిచ్చెనమెట్ల వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా పిడిఎస్యు సమరశీల పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో సామాన్య ప్రజానీకానికి విద్య అందకుండా చేస్తున్నారన్నారు. 70 ఏళ్ల తర్వాత కూడా దేశంలో విద్యను అందించలేని స్థితి ఉందన్నారు. ఉన్నత విద్యను చదవడానికి వస్తున్న బహుజనులకు విద్యను అందకుండా చేసేట్లు పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. వేలాది ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇన్ని ఖాళీలతో ఎలా విద్యను అందిస్తారని ప్రశ్నించారు. సమానమైన, ఉచితమైన, నాణ్యమైన విద్య కోసం పిడిఎస్యు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సభలో ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ హెచ్సీయూ, ప్రొఫెసర్ కాసిం ఉస్మానియా, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు ఉస్మానియా, ప్రొఫెసర్ వినాయక రెడ్డి, డాక్టర్ గుమ్మడి అనురాధ, టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, పూర్వ పిడిఎస్యు నాయకులు వడ్డెల్లి కృష్ణమూర్తి, తూల రాజేందర్, మనోహర్ రాజు,హన్వేష్ ఎస్ ఎల్ పద్మ, ఆవుల అశోక్, కేవీస్ ప్రదీప్, జూపాక శ్రీనివాస్ బోయినపల్లి రాము, ఆర్ రవికుమార్, సిహెచ్ శిరోమణి, పశ్చిమబెంగాల్ విద్యార్థి నాయకులు ప్రియం తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ నరసింహారావు పృధ్వి నరేందర్ భాస్కర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ ప్రవీణ్ సాయికుమార్ కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు వెంకటేష్ ,రాకేష్, తిరుపతి, అజయ్,గణేష్, అనిల్, కావ్య, నవీన్, నరేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్ బ్రేక్ ఫెయిలై గోడను ఢీ... 10మంది విద్యార్థులకు గాయాలు

## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ , అక్టోబర్ 1:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో మంగళవారం ఉదయం బ్రేక్ ఫెయిలయ్యి అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్ గోడను ఢీ కొట్టగా బస్సులోని 20మందిలో 10 విద్యార్థులు గాయపడ్డారు. గాయపడ్డ విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు అవంతిపురం లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో దైవదర్శనం చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విద్యార్థులకు వెంటనే వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యులకు సూచించారు.గాయపడ్డ విద్యార్థులు, వారి తల్లితండ్రులతో మాట్లాడి నేను తోడుగా ఉన్నానని వారికి ధైర్యం ఇచ్చారు.అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి విద్యార్థులు గాయపడి ఇంత సమయం అవుతున్నా ఇంతవరకు మీరు ఎందుకు రాలేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్న పిల్లల స్కూల్ బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడుపుతున్నారని వారిపై మండిపడ్డారు.అనంతరం విద్యార్థులకు అందరికీ దగ్గరుండి ఎక్స్ రే తీయించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



ఎప్పటికప్పుడు మాకు పరిస్థితులను తెలపాలని డాక్టర్లకు ఆదేశించారు. ఏదైనా అత్యవసరమైతే ప్రైవేటు ఆసుపత్రికి తరలించమని ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# బొంతు రామ్మోహన్ ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్1:హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ గత 3 రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే చర్లపల్లిలోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి బొంతు రామ్మోహన్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మహమూద్ అలీ,పెద్ది సుదర్శన్ రెడ్డిలు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు,గొల్లూరి అంజయ్య, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కాసం మైపాల్ రెడ్డి,ఇంద్రయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ బోర్డు చైతన్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ

## - ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు

మిర్యాలగూడ , అక్టోబర్ 1:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని చైతన్య పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు అనేక పరిమాణాలలో బతుకమ్మలను ఆకర్షణగా పేర్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. అద్భుతంగా తయారుచేసిన బతుకమ్మలకు బహుమతులను చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.జయంతి, కరస్పాండెంట్ ఆర్. నర్సిరెడ్డిలు అందజేశారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల నిర్వహణ ప్రకృతిని పూలను పూజించే విధానం పిల్లలకు ముందు తరాలకి ఆచార్య సంప్రదాయాన్ని అందించడంలో పాఠశాల ముందుంటుందన్నారు. ప్రకృతి పండగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నానన్నారు. ప్రిన్సిపాల్ జయంతి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు పాఠశాల ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు రకరకాల పూలతో అందమైన బతుకమ్మలు తయారు చేయటం అలాగే వారి జీవితాల్లో రంగురంగుల పూలతో ఆనందదాయకంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కస్తూర్బా స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 1... కస్తూర్బా స్కూల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కస్తూర్బా స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగు పూలతో బతుకమ్మలను తయారుచేసి స్కూల్ ఆవరణలో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎండి ఇస్మాయిల్, కరస్పాండెంట్ ఇంతియాజ్ బేగం మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ప్రతి పండుగను నిర్వహిస్తూ పండుగ విశేషాలను తెలియజేస్తామని తెలిపారు.



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్.

పినపాక, అక్టోబర్ 1, వార్త మిర్రర్,

పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించు దసరా మెగా క్రికెట్ క్రీడాలను మంగళవారం ప్రారంభించారు.ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ పాల్గొన్నారు. క్రీడాకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపి రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఇలాంటి క్రీడలను నిర్వహించడం చాలా మంచి ఆలోచన అన్నారు. ఎన్నో రకాల ఆటలు ఉన్నప్పటికీ క్రికెట్ క్రీడకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే అని అన్నారు. దసరా సెలవులు సందర్భంగా విద్యార్థులు క్రికెట్ ఆట ప్రాక్టీసు చేసుకోవడానికి ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా క్రీడాకారులు, అభిమానులు వచ్చి మరి హాజరవుతున్నారు అని ఆయన అన్నారు. గోపాలరావుపేట క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి రోజు ఏడూళ్ళ బయ్యారం పోలీస్ టీమ్ మరియు పినపాక ప్రెస్ క్లబ్ టీమ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ ను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం లో సందడి వాతావరణం నెలకొంది. క్రీడాకారులకు , క్రీడాభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోపాల్రావుపేట క్రికెట్ యూత్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి భవాని శంకర్, బుస్సి శ్రీనివాసరావు,సూర నరసింహారావు, అచ్చ నవీన్, పినపాక పాత్రికేయులు తోట గంగాధర్, బిల్లా నాగేంద్రబాబు,బూర శంకర్, అండెం యాకన్న, కట్ట శ్రీనివాస్ రావు, ప్రజా గాయకులు సిద్దెల హుస్సేన్, టోర్నీ నిర్వాహకులు జలగం అశోక్,కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్, కొంపెల్లి మల్లేష్, కొంపెల్లి నాగేశ్వరరావు, రేస్ కోటేశ్వరరావు గ్రామస్తులు ఊడుగుల ఐలయ్య,కొంపెల్లి నాగేశ్వరరావు, బండారి గిరి ప్రసాద్, అనిపెద్ది జంపయ్య బ్రదర్స్,డీజే టిల్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీసీ నాయకులు

## మంత్రి సురేఖకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలె : బీసీ రాజ్యాధికార సమితి

సిరిసిల్ల వార్తా మిర్రర్ ప్రతినిధి....తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి, బీసీ మహిళ అయిన కొండా సురేఖపై బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం ట్రోలింగ్ ను తప్పుపడుతూ.. సిరిసిల్లలో బీసీ రాజ్యాధికార సమితి ఆందోళన చేపట్టింది. సిరిసిల్ల పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి.. నిరసన తెలిపారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. బీసీ మహిళ అయిన ఆడబిడ్డ పట్ల అనుచితంగా.. అమర్యాదగా ట్రోల్ చేయడాన్ని దాసు సురేష్ తీవ్రంగా ఖండించారు. "బీసీ మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే ఇకపై సహించబోం.. నీకు రాజకీయ భిక్షపెట్టిన పద్మశాలి ఆడబిడ్డని అవమానిస్తావా..?" అని ప్రశ్నించారు. కేటీఆర్ ను రాజకీయంగా బొందపెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని చాలెంజ్ చేశారు. బీసీ మహిళ అయిన సురేఖపై ట్రోలింగ్ చేయడం అంటే .... యావత్ మహిళలను అవమానించినట్లేనని దాసు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కొండా సురేఖను బీఆర్ఎస్ సోషల్ మీడియా అవమానిండాన్ని... బీసీ మహిళలతో పాటు, చేనేత మహిళా కార్మికుల ఓట్లతో గెలిచిన కేటీఆర్ తీవ్రంగా ఖండించాలని కోరారు. ఇప్పటికైనా కేటీఆర్.. కొండా సురేఖకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా చేనేత మహిళా కార్మికులతో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన



కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ రాజ్యాధికార సమితి సిరిసిల్ల ఇంచార్జ్ , ఉమ్మడి కరీం నగర్ ప్రధాన కార్యదర్శి గోనె ఎల్లప్ప నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు వెలుముల స్వరూప , కాముని వనిత, సామల రోజా, అన్నల్దాస్ భాను , నల్ల శ్రావణ్ కుమార్ ,పోకల సాయికుమార్ ,మంగ ప్రశాంత్ , కొక్కుల రాజు , బచ్చు ప్రసాద్ , చౌడారపు రాజు , వంగరి దత్తు , గాజుల సాగర్ రెబ్బ శ్రీనివాస్.ఇంకా ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిఐటియు ప్రతిపక్ష కార్మిక సంఘంగా తన బాధ్యతను నెరవేరుస్తుంది

మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వడానికి పోరాటం చేశామని, అదేవిధంగా వారు మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ రెండు సంవత్సరాల కాలంలో అమలు చేయించేలా ఒత్తిడి తెస్తూ, ప్రతిపక్ష కార్మిక సంఘంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తన బాధ్యతను నెరవేరుస్తుందని యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండే శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిపై కార్మికులను కలుసుకొని, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే లాభాల వాటా విషయంలో కార్మికుల మన్ననులు పొందలేకపోయారని, పోరాట సంఘమని గెలిపిస్తే, అధికారం ఎక్కువ రోజులు కావాలని, ఆలస్యం చేశారని విమర్శించారు. గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం వచ్చినందున ఇప్పటికైనా స్ట్రక్చర్ సమావేశాల కొరకు యాజమాన్యంపై ఒత్తిడి చేసి, మొదటి సమావేశంలోనే అలవెన్సుపై ఐటి మాఫీ, సొంతింటి కల, మారుపేరు వంటి అంశాలను మొదటిగా పరిష్కరించి, కార్మికుల మెప్పు పొందాలని డిమాండ్ చేశారు. అన్ని గనుల పైన లాభాల గురించి విడుదల చేసిన కరపత్రానికి, అసలు లాభాలకు తేడాలు ఉన్నందున సరిచూసుకోవాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉండగా తప్పుడు లాభాలు ప్రకటిస్తున్నారని, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసి, తీరా గెలిచాక శ్వేతపత్రం అడగడం తప్పు అన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. పలు కార్మిక సమస్యలు గత కొన్ని సంవత్సరాల పెండింగ్లో ఉంటున్నందున వాటిపై దృష్టి పెట్టి, పరిష్కరించాలని కోరారు. ఏరియాలో సైతం డిస్పెన్సరీ, ఆసుపత్రులలో వైద్యులు సరిగా ఉండటం లేదని ఆరోపించారు. రానున్న చలికాలన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు రావలసిన గరం కోట్లు సకాలంలో ఇప్పించడంతోపాటు ఈసారైనా నాణ్యమైన బాట బూట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బిఎంఎస్, సిఐటియు, ఏఐటియుసి, హెచ్ఎంఎస్ నాలుగు జాతీయ కార్మిక సంఘాలు కలిసి



8750 రూపాయల పెరుగుదలతో 93,750 రూపాయల మెరుగైన పిఎల్ఆర్ బోనస్ సాధించామని, ఇది కార్మిక సంఘాల ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కకుండా, కార్మికుల పక్షాన ప్రతిపక్షంగా చేస్తున్న సూచనలను, విమర్శలను అర్థం చేసుకొని కార్మిక సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు. కార్మిక సంఘాలు ఇచ్చే పిలుపులో కార్మికులందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సభ్యత నమోదు కార్యక్రమంలోనూ ఉద్యోగులు పాల్గొని, పోరాడే కార్మిక సంఘాలకు తోడు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి చీకటి వంశీ, నాయకులు ఆదర్శ్, చైతన్య రెడ్డి, రాంబాబు, సీనియర్ నాయకులు అలవల సంజీవ్ లు పాల్గొన్నారు.



# ఈ ఫోటోలు చూడండి సార్?

# మా వార్డును స్వచ్ఛ వార్డ్ గా చేయండి

మిర్యాలగూడ , అక్టోబర్ 1:-( వార్త మిర్రర్) అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేపట్టిన స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో 16వ వార్డు పారిశుద్ధ్య సమస్యలు తీర్చాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వము మున్సిపాలిటీలలో తలపెట్టిన స్వచ్ఛ సేవ కార్యక్రమంలో కనీసం వార్డువైపు చూడని మున్సిపల్ అధికారులు ఈ వార్డులో కాలనీ లోని ఇండ్ల వారు ఖాళీ ప్రదేశాలలో చెత్తను వేస్తున్న మున్సిపల్ అధికారులు కానీ, కౌన్సిలర్లు పట్టించుకోకపోవడం గమరహానీయం, మున్సిపల్ చైర్మన్ కు, కౌన్సిలర్ కు ఈ సమస్యపై తెలియజేస్తే నాలుగు రోజులకోసారి ట్రాక్టర్ తో చెత్త తీసిన గంటలోపే మళ్లీ భారీ స్థాయిలో చెత్తను వేయడమే కాకుండా, డైపర్లు, వ్యర్థ పదార్థాలు వేయడంతో వీధి కుక్కలు ఆ కవర్లను తీసుకొచ్చి ఇంటి గేట్ల ముందు వెయ్యడంతో ఆ రోడ్డుపై వెళ్లాలని ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ సమస్య ఈ గాంధీ జయంతి సందర్భంగా మా కాలనీ స్వచ్ఛ 16వ వార్డుగా మారుస్తారని అధికారులకు వార్డ్ ప్రజలు మనవి చేస్తున్నారు.



# ప్రకృతి యొక్క దయాగుణం మన బలానికి మూలం

## ప్రకృతి యోగ గురూజీకి మైక్ సెట్ ను అందజేసిన దంపతులు

దేవరకొండ అక్టోబర్ 01 వార్త మిర్రర్ ప్రకృతి యొక్క దయాగుణం మన బలానికి మూలం అని సైదయ్య ప్రకృతి యోగ గురూజీ దేవరకొండ పట్టణంలో గత పది రోజులుగా పట్టణంలో సైదయ్య ప్రకృతి యోగ ఆసనాలు ప్రాణాయామం ఈ ప్రకృతి యోగాలో దేవరకొండ పట్టణ ప్రముఖులు పరిసరాల ప్రాంతాల ప్రజలు గత పది రోజులుగా యోగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు దేవరకొండ పట్టణ ప్రముఖులు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి నేతృత్వంలో ఏర్వ కృష్ణయ్య-లీలావతి లు యోగా నిర్వహించే నిర్వాహకులకు వారికి అవసరమైన 5000/- రూపాయల విలువచేసే మైక్ సెట్ ను వారికి అందజేశారు. అనంతరం గురూజీ దంపతులకు శిరాందాసు సుదర్శన్ శివపార్వతి లు వారికి దసరా పండుగ పురస్కరించుకొని నూతన వస్త్రాలను అనంతరం గురూజీ మాట్లాడుతూ చికిత్సల కోసం, మేము స్వచ్ఛమైన రూపంలో ప్రకృతి మూలకాలను మాత్రమే ఉపయోగిస్తామనీ,అందమైన నిర్మలమైన కలుషితం లేని వాతావరణంలో ఉండటం వలన, చికిత్సలను సులభతరం చేయడానికి స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, తాకబడని నేల, సమృద్ధిగా సూర్యరశ్మి ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అత్యంత ప్రామాణికమైన రీతిలో యోగా నేచురోపతి అభ్యాసానికి తమను తాము అంకితం చేస్తామని తెలిపారు., ప్రకృతి సౌందర్యం ప్రశాంతతతో కలిసి, ప్రకృతి శక్తి మిమ్మల్ని ఒక రూపాంతర ప్రయాణంలో తీసుకువెళుతుంది అని ఆయన అన్నారు.అనారోగ్యకరమైన జీవన విధానం యొక్క గందరగోళం నుండి విడిచిపెట్టి, అంతర్గత సామరస్యం ప్రశాంతత స్థితిలోకి మార్చ డానికి అనుమతిస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జగదీశ్వర్, నరహరి,జెల్లా అశోక్, యమున, భరతయ్య, రామకృష్ణ చారి, సాధకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎస్యూఐ కోఆర్డినేటర్ శ్రీకాంత్

దేవరకొండ అక్టోబర్ 01 వార్త మిర్రర్ :

ఢిల్లీ యూనివ్సిటీ స్టూడెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో ప్రచారం ముగించుకొని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పూల మొక్క బహుకరించిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఢిల్లీ యూనివ్సిటీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ప్రాంతం నుండి వెళ్లి ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికలలో ప్రకారం చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగటి హరీష్, పంబాల పర్వతాలు, కుంభం రామకృష్ణ గౌడ్, నీలం ఆంజనేయులు యాదవ్, ఈద నాగరాజు పాల్గొన్నారు.

# ఉమెన్స్ అండ్ గర్ల్స్ అవర్నెస్ ప్రోగ్రాం లో

# భారత్ సేవా రత్న నేషనల్ అవార్డు అందుకున్న వెంకటలక్ష్మి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 01



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ నిర్వహించిన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన స్టాఫ్ వయోలెన్స్ ఉమెన్స్ అండ్ గర్ల్స్ అవర్నెస్ ప్రోగ్రాం లో భారత్ సేవా రత్న నేషనల్ అవార్డు -2024 వెంకటలక్ష్మి అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దబ్బటి శేఖర్ చరవాణి ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లా డుతూ నేను చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి (పి ఇ టి )గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు.



# శిశు మందిర్ పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీలు, వారి తల్లులు, మహిళ ఉపాధ్యాయురాలు తంగేడు పూలు, గునుగు పూలు, గుమ్మడి పూలతో, గౌరమ్మతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, అధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణ, బండారి సూరిబాబు, ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా రైతు ఐక్యవేదిక ధర్నా విజయవంతం చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1 జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాలుగవ తారీఖు రోజున జగిత్యాల లో జరిగే ధర్నాకు రైతులు అందరు పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి రాయికల్ మండలం ఆలూరు లో రైతుల ఉద్దేశించి అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో బాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. రెండు లక్షల వరకు రుణమాఫీ జరగని రైతులకు నిధుల విడుదల, వరి ధాన్యాన్ని అన్ని రకాలు వడ్లకు 500 బోనస్, పెట్టుబడి సహాయం ఎకరాకు ఏడువేల ఐదు వందల జాప్యం చేస్తున్నందుకు నిరసన గా రైతులు నాలుగున జగిత్యాలలో జరిగే ధర్నా లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, మల్లయ్య, నారాయణ.మెక్కొండ రాంరెడ్డి, ఎలిపెద్దీ మల్లారెడ్డి , పుప్పాల రాజారెడ్డి, రాజశేఖర్, జనార్దన్, మల్లయ్య, అంజిరెడ్డి, బాబుజాన్, చాంద్, రైతులు పాల్గొన్నారు.



# 139 మంది విద్యార్థులకు ఒకే

# ఒక్క మూత్రశాల.. అవస్థలు పడుతున్న విద్యార్థినిలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల అవరణలో ఒకే మూత్రశాల ఉండడంతో క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వస్తోంది. ముఖ్యంగా విద్యార్థినిలకు గంటల తరబడి నిరీక్షణ తప్పడం లేదు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండాపోయింది. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 77 మంది విద్యార్థులున్నారు. వీరిలో 37 మంది బాలికలు, 40 మంది బాలురు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలో 62 మంది విద్యార్థుల్లో 36 మంది బాలికలు, 26 మంది బాలురు ఉన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మొత్తం కలిసి 139 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరికి కలిపి ఒకే మూత్రశాల ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో నిర్మించిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో కూల్చివేశారు. కూల్చివేసిన మరుగుదొడ్ల స్థానంలో ఉపాధి హామీ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేబట్టి పనులు కొనసాగుతున్న సమయంలోనే నిధులని రద్దు చేశారు. దీని ఫలితంగా అర్ధాంతరంగా మరుగుదొడ్ల నిర్మాణం ఆగిపోయింది. అప్పటి నుండి పాఠశాల లో ఉన్న 139 మంది విద్యార్థులకి ఒకే మూత్రశాల ఉంది. బహిర్భూమి వెళ్ళాల్సిన పరిస్థితి వస్తే, ఇంటికి పోవాల్సిందే..! క్యూ లైన్ లో నిలబడి మూత్రాశాలలకి పోవాల్సిన దయనీయ పరిస్థితులలో విద్యార్థుల తల్లిదండ్రులు టీసీలు ఇవ్వాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. మరోవైపు విద్యార్థులు వెళ్లిపోతే, పాఠశాల ఎలా నడిపేదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

# కార్మికుల వివరాలు పంపడంలో నిర్లక్ష్యం

# వహించవద్దు స్థానిక అధికారులే బాధ్యత వహించాలి



మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించేందుకు సెప్టెంబర్ 28 లోపు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపమని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు వివరాలు పంపడంలో నిర్లక్ష్యం వహించవద్దని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (ఎస్సికేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు లు ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం 2023-24 లో సింగరేణికి వచ్చిన లాభాల్లో పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల బోనస్ 5 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించిన మేరకు సెప్టెంబర్ 28 వరకు కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపమని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఐనప్పటికీ కొంతమంది అధికారులు కార్మికుల వివరాలు పంపకపోవడంతో గడువు పెంచుతూ మరల యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గనులలో, ఇతర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పూర్తి వివరాలు పంపడంలో కొంతమంది కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో స్పష్టమైతుందని ఆరోపించారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యం మూలంగా కార్మికులకు నష్టం జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపించడంలో బాధ్యత వహించకపోతే, జరగబోయే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, జీవితంలో అభివృద్ధి చెంది, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ ఆకాంక్షించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవం (వెల్కమ్ పార్టీ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమీరున్నిసా, జి శ్రీనివాస్, కే చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు, కే జగన్మోహన్, సిహెచ్ బానేష్, ఎండి వజీర్ అలీ, బి ప్రదీప్, ఈ ప్రభాకర్, కె కోటేశ్వర్, సిహెచ్ సతీష్, శ్రీకాంత్, ఏ అనిత, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ

### ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ శ్రావణ్

దేవరకొండ అక్టోబర్ 01 వార్త మిర్రర్ :

తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పూల పండగ బతుకమ్మ అని తెలంగాణ రాష్ట్రం అధికార పండుగగా గుర్తింపు పొందినటువంటి పువ్వుల పండగ బతకమ్మ అని పాఠశాల కరస్పాండెంట్ శ్రవణ్ కుమార్ అన్నారు మంగళవారం నాడు ఎంగిలిపువ్వు బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో ముందస్తు బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు తీరక్క పువ్వులతో అందమైన బతుకమ్మలను తీసుకువచ్చారని అందంగా ముస్తాబైన చిన్నారులు సైతం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలతో ఆటలు ఆడారని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో తొమ్మిది రోజులపాటు పువ్వులను పూజిస్తూ జరుపుకునే గొప్ప పండుగని తెలిపారు .ఈ సందర్భంగా బతుకమ్మలు తీసుకొచ్చిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## డాక్యార్డ్ ఎంప్లాయిస్, పారిశ్రామిక వాడా ప్రజలు ఎమర్జెన్సీ కోసం త్వరగా నిర్మాణం చేయాలి అన్ని కోరుతున్న ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం వార్త మిర్రర్ నేవెల్ డాక్యార్డ్ లో పారిశ్రామిక ప్రజల కోసం మరియు వేలాదిమంది ఉద్యోగస్తులు సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి మీదగా ఇప్పుడు పునర్నిర్మాణం జరుగుతున్న,కారణంగా కాన్వెంట్ జంక్షన్ పారిశ్రామిక వాడ ప్రజలు, ఆరోగ్య రీత్య అంబులెన్స్ కూడా ఈ దారిలోనే వెళ్ళేది, ఇప్పుడు చుట్టు తిరిగి హాస్పిటల్ కి చేరుతున్నాయి, ఎమర్జెన్సీ కోసం ఈరోడ్డు ఉపయోగంలో ఉన్న రిపేర్ కారణంగా మరియు మేఘన పేట, అశోక పార్క్ నుంచి వచ్చే ఎంప్లాయిస్ షీలా నగర్ వెళ్లి తిరిగి కృష్ణ గేటుకి రావడం వల్ల 13 కిలో మీటర్లు అదనంగా ప్రయాణించడమే కాకుండా భారీ వాహనాల మధ్య ప్రయాణించడం వల్ల ఆక్సిడెంట్లయ్యి ఒక ఎంప్లాయ్ మరణించడం మరియు చాలా గాయపడరు జరిగిందని, త్వరగా నిర్మాణం చేయాలని గణబాబు, కోరుతున్నారు, అలాగే,ప్రత్యామ్నాయ తాత్కాలిక పరిష్కారం ఎస్బిసి వద్ద మేఘాద్రి గేటు అలాగే విజయనగరం గేటు మీదగా నేవల్ ఎంప్లాయిస్ కి అనుమతి ఇవ్వాలని కోరిన వివిధ సంఘాల జాయింట్ ట్రేడ్ యూనియన్ కమిటీ .

## నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 01 ప్రత్యేక సంస్కృతి తెలంగాణ సొంతం –బాలలక్ష్మి విలక్షణమైన, ప్రత్యేక సంస్కృతి తెలంగాణ సొంతమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో పూలను, ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణకు మాత్రమే సొంతమని ఆమె అన్నారు. నేటి తరం వాళ్ళు ఈ సంస్కృతిని కొనసాగిస్తూ, వచ్చే తరానికి అందించాలని ఆమె అన్నారు. ఆ సంస్కృతిని మోసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులపై ఇంకా ఎక్కువగా ఉందని అన్నారు. నేటి వాట్సాప్,ఫేస్బుక్ తరంలో కూడా బతుకమ్మ సంస్కృతిని కాపాడడం కోసం నలంద విద్యార్థులు ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ఆమె అభినందించారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి బతుకమ్మను ఆడారు. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణుకుమార్, డైరెక్టర్స్ వాలుగొండ శ్రీనివాస్, పానుగాళ్ల మల్లేశం, చిలువేరు దుర్గయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు శీనప్ప, లింగయ్య, రాములు,నాగలక్ష్మి, మహేష్, చంద్రశేఖర్, శివప్రసాద్ ,శంకర్ ,శ్రీదేవి, మాధవి, ప్రియాంక ,యాదగిరి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా సదరన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ యాన్యువల్ కల్చరల్ ఫెస్ట్ -2024

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ టీడీపీ ప్రెసిడెంట్ ,గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాస్, విశాఖ జనసేన పార్టీ అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, క్రమశిక్షణ, పట్టుదలతో చేసిన ప్రయత్నం తప్పకుండా సఫలీకృతం అవుతుంది ఈరోజు వైజాగ్ కన్వెన్షన్ లో సదరన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ యాన్యువల్ కల్చురల్ ఫెస్ట్ –2024 ఘనంగా నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్య సాధన లో ప్రతి ఒక్కరూ కష్టపడి విజయ తీరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం సదరన్ అధినేత శ్రీ సతీష్, పెద్దలు పల్లా శ్రీనివాస్ , వంశీకృష్ణ గారిని ఘనంగా సన్మానించారు. అనంతం విశేష ప్రతిభ కనబరిచిన స్టూడెంట్స్ కు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో సదరన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ స్టూడెంట్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

### - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి

### -త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు

### -త్రినిటీ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 1

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి త్రినిటీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 24 అడుగుల బతుకమ్మ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి దసరా సెలవులు కావడంతో మంగళవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో విద్యార్థులు పూల బతుకమ్మలను తయారు చేసి నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి కోడలు తరుణ్యా సంకీర్త రెడ్డి పాల్గొని విద్యార్థుని విద్యార్థులతో ఆనందంగా ఆహ్లాదంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం ఆడడం జరిగింది.తనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి మాట్లాడుతూ ఉగ్రరూపమైన సూర్యుని చూపెడుతూ బాలబాలికలు బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉంటే సూర్యుడు వెలవెల పోయాడు అని అన్నారు. 3000 మంది త్రినిటీ బాలబాలికలతో ఈ కార్యక్రమాన్ని పంచుకోవడం ఎన్నటికీ మరువలేని మంచి అనుభూతిని కలిగించిందని అన్నారు. భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించిన త్రినిటీ విద్యాసంస్థలను మనస్పూర్తిగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు,కౌన్సిలర్లు బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,మొగుదాల రమేష్ గౌడ్,మండల గాంధీ గ్లోబల్ సభ్యులు వెన్ రెడ్డిసంధ్య,త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సంస్కృతికి పత్రిక బతుకమ్మ

### శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు



మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు పూలతో బతుకమ్మలను పేర్చి, పిల్లలతో కలిసి కోలాటంతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ అని, కాకతీయుల కాలంలో జరిగిన యదార్థ గాథ ఆధారంగా బతుకమ్మ పండుగ ఆచరణలోకి వచ్చిందని తెలిపారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా భావిస్తూ, కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగడిపూలు, పలు రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మధ్యలో గౌరీ దేవిని పెట్టి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, మహిళలను ఒక చోటికి చేర్చి, ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ అని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం ఎం రాజు, ఏజెడ్ఏసి నాగరాజు లు పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్, డీన్ ఎండి ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తరాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్న హెల్ప్ ఏజ్ ఇండియా

తార్నాక లో ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలు నిర్వహించిన హెల్ప్ ఏజ్ ఇండియా



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబరు 1.... అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, హెల్ప్ ఏజ్ ఇండియా దేశవ్యాప్తంగా జనరేషన్స్ టుగెదర్ పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. యువతకు, పెద్దలకు మధ్య సంభాషణ, గౌరవాన్ని, సహకారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో, కలుపుకొని వెళ్లేలా మరియు ఏజ్–సెన్సిటివ్ సమాజాన్ని రూపొందించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు తమ సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖుల తెలివైన ప్రసంగాలు చేశారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను గుర్తించి, మద్దతు ఇవ్వడానికి అనుగుణంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ దృష్టి సారించాయి.ఢిల్లీలో క్యాంపెయిన్ను ప్రారంభించిన హెల్ప్ఏజ్ ఇండియా గౌరవ బ్రాండ్ అంబాసిడర్గా ప్రఖ్యాత నటి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత షర్మిలా ఠాగూర్ను నియమించుకున్నామని ప్రకటించిన హెల్ప్ఏజ్, ఆమె ఈ ప్రచారంలో పాల్గొంటున్నారని ప్రకటించింది.తరాల మధ్య ఉన్న అడ్డంకులను తొలగించడం, పెద్దల్లో ఒంటరితనపు సమస్యలను పరిష్కరించడం, సమాజంలోని చిన్న మరియు పెద్ద వయసు ఉన్న సభ్యుల మధ్య సంభాషణను, సానుభూతిని ప్రోత్సహించడం వంటి వాటిపై ఈ క్యాంపెయిన్ దృష్టి సారిస్తోంది.ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వేపూరి గోపాలరావు, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీధర్ సహా ముఖ్య ప్రముఖులు ప్రసంగించారు. ఇద్దరు వక్తలు సమాజానికి సహకరించడంలో రిటైర్డ్ ప్రొఫెషనల్స్ పాత్రను మరియు వృద్ధుల సంరక్షణకు మద్దతు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వేపూరి గోపాలరావు, అఖిల భారత విశ్రాంత రైల్వేమెన్ సమాఖ్య అధ్యక్షుడు ఎస్. శ్రీధర్తో పాటు వక్తలు సమాజంలో రిటైర్డ్ ప్రొఫెషనల్స్ పాత్ర, వృద్ధుల సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ముఖ్య అతిథి, తెలంగాణ ప్రభుత్వ ఐటి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వృద్ధుల జీవన నాణ్యతను పెంపొందించడంలో సాంకేతికత పాత్ర గురించి మాట్లాడారు. గౌరవ అతిథి, తెలంగాణ రాష్ట్ర సెర్ప్ సీఈవో దివ్య, ఐఏఎస్ గ్రామీణ వృద్ధుల సంరక్షణపై మాట్లాడారు. జనరేషనన్స్ టుగెదర్ ప్రచారం తరాల మధ్య పరస్పర చర్యను ప్రోత్సహించడం, సం భాషణలు, సంబంధాలు, సహకారాలను సురళం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కనుక మేము మరింత వయో సున్నిత సమాజాన్ని రూపొందించడంలో సహాయపడగలము. మనం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, వృద్ధుల నుంచి యువకులు విలువైన జీవిత పాఠాలు నేర్చుకోగలిగే సంఘటిత సమాజాన్ని నిర్మించడానికి ఎప్పటికప్పుడు మారుతున్న డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా తరతరాల మధ్య బలమైన సంబంధాల ఆవశ్యకతను మనం ప్రతిబింబించాలి. 'అన్ని యుగాలకు సమాజం వైపు' అనే అంశం గతంలో కన్నా చాలా సందర్భోచితమైనది. మేము కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తూ, వృద్ధులకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని, మరింత సానుభూతితో కూడిన వయస్సుతో కూడిన సమాజాన్ని సృష్టించేందుకు వివిధ భాగస్వాములతో కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నాము" అని హెల్ప్ఏజ్ ఇండియా సీఈఓ రోహిత్ ప్రసాద్ తెలిపారు. హెల్ప్ఏజ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ, హెల్ప్ఏజ్ ఇండియా టెరిటరీ హెడ్ యతేంద్ర యాదవ్ మాట్లాడుతూ క్యాంపెయిన్ అనేది యువకులను, పాత తరం ఇద్దరూ కలిసి ఒకరితో ఒకరు అనుసంధానం అయ్యే ఫోరమ్లు, ప్లాట్ఫారమ్లను సృష్టించడానికి సంబంధించి నిర్వహిస్తున్నాము. ఇందులో ఇరు వయసు వర్గాల మధ్య ముఖాముఖి ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటి మధ్య సున్నితత్వం, అభ్యాసం కోసం మేము హైదరాబాద్లో ప్రత్యేకించి ఇంటర్జెనరేషన్ డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడంపై దృష్టి సారిస్తున్నాము. అలాగే పెరుగుతున్న డిజిటల్ ప్రపంచంలో వృద్ధులు అనుసంధానం అయ్యేందుకు సహాయం చేస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా వారు తమ జీవిత అనుభవాలను యువ తరంతో పంచుకునేందుకు అవకాశం ఉంటుంది" అని వివరించారు.ఈ కార్యక్రమంలో 'ఓల్డ్ ఆఫ్ ది ఓల్డ్' వృద్ధులు, స్త్రీలు సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ సత్కరించారు. వృద్ధుల ప్రయత్నానికి మద్దతుగా నిలిచిన ప్రముఖులు మరియు పాల్గొన్న వారికి సేవ్ , హెల్ప్ఏజ్ ఇండియా సీనియర్ మేనేజర్ వి.సుభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.

## మోడల్ స్కూల్లో బతుకమ్మ పండుగ సంబరాలు



మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీలు తంగేడు పూలు, గునుగు పూలు, గుమ్మడి పూలతో, గౌరమ్మతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ


విశాఖపట్నం వార్త మిర్రర్ పశ్చిమ నియోజకవర్గం లో పారిశ్రామిక వాడలో 62 వా వార్డ్ తెలుగుదేశం నాయకుల అయన రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలా జోగి ఆధ్వరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరిగినది.గుడివాడ అప్పన్న కాలనీలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాస్ బూత్ కన్వీనర్ నగిరెడ్ల నర్సింగరావు , అన్నిపు చంద్రశేఖర రావు నాయకులు పాల్గొన్నారు

## వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి



మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి పాలక ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యతమిస్తూ ప్రత్యేక చట్టాలు రూపొందించి, వాటిని అమలు చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం(టిబిఎస్ఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతే కోరారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని టిబిఎస్ఎస్ కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విశ్రాంత కార్మికులు లక్కాకుల రాజయ్య,బాబురావు లను సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం రాజలింగు మోతే మాట్లాడుతూ, కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులు ధారపోసి, తుది దశలో వృద్ధులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, కన్న బిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడంలేదని, కన్న బిడ్డలు, సమీప బంధువులు వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఆరుగురు వృద్ధుల్లో ఒకరు శారీరక, మానసిక,ఆర్థిక,లైంగిక వేధింపులకు గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ, ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని, తద్వారా దేశాభివృద్ధి సైతం కొంటుపడుతుందన్నారు. వృద్ధులకు ప్రత్యేక చట్టాలు అమలు చేస్తూ, వారికి సరైన వైద్య చికిత్సలు, కౌన్సిలింగ్ అందించడంపై పాలకులు దృష్టి సారించాలని కోరారు. ప్రధానంగా వృద్ధుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కొమ్ము శ్రీనివాస్, సంఘం జిల్లా సభ్యులు మాడుగుల కుమార్, లవ కుమార్, వలస శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## శివాని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



మందమర్రి అక్టోబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని శివాని పాఠశాలలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను పేర్చుకుంటూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అర్థం పట్టే విధంగా ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి దసరాకు ముందు సద్దుల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా రకరకాల రంగుల పూలతో మహిళలు బతుకమ్మను పేర్చి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి బతుకమ్మను ఆడుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతూ పాటు వివిధ రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.